# GLOBAL TELUGU CHRISTIAN MINISTRIES

Founder & President



Apo. Rev. Dr. Livingston Gadde

## NEWS LETTER

Co - Founders



Dr. David Chigurupati



Rev. Dr. Joseph Paturi
Vice - President

For Private Circulation only

Jan - Feb 2017





రెవ. ప్రియనాథ్ రూఫస్
ఎక్సిక్యుటివ్ డైరెక్టర్, జీటీసీయెం


# గురి / లక్ష్యం

"గురి యొద్దకే పరుగిడుచుంటిని క్రీస్తుని పిలుపుతో, బహుమానము పొందు రీతిని అలయక, వెనుదిరుగక" అని అద్భుతమైన మిషనల్ సాంగ్ రాశారు శ్రీ ఆకుమర్తి డేనియల్. ఇది 1999 లో విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఐ.ఇ.ఎమ్. నేషనల్ కన్వెన్షన్‌కు థీమ్ సాంగ్ గా రాయబడింది. తప్పనిసరిగా కొంతమందైనా ఆ కన్వెన్షన్‌లో ఒక గురిని ఏర్పాటుచేసుకొని వుంటారు అని నేననుకొంటున్నా! అవును, 'గురి చూసి కొట్టాలి', లేదా 'గురి యొద్దకు పరుగెత్తాలి'. ఇన్ బోత్ కేసెస్ గురి ప్రాముఖ్యమైనది. ఈ రెండింటిలో ప్రతివారూ ఏదో ఒకటి చేయొచ్చు. మొదటి ఆప్షన్‌కు వస్తే (గురి చూసి కొట్టాలి) – గురి ఏమిటి? ఎవరు కొట్టాలి? ఎలా కొట్టాలి? అనే ప్రశ్నలు తలెత్తడం సహజం. కీర్తనకారుడు "యౌవన కాలమందు పుట్టిన కుమారులు బలవంతుని చేతిలోని బాణములవంటివారు" (కీర్తన 127:4) అంటున్నాడు.

యెహోవా దేవుని చేతిలో విల్లు వుంది (విల్లు యేసుక్రీస్తు). ఆ విల్లులో నీవూ నేనూ అంబులము (బాణాలు). వంచేవాడు తండ్రియైన దేవుడు గనుక విల్లు అయిన యేసుక్రీస్తు ఎంతైనా వంగుతాడు. వంగిన విల్లుకు తగిన అంబుగా నీవుండకపోతే విల్లు వంగడం వలన ఫలితం వుండదు. మన మినిస్ట్రీలు యేసుక్రీస్తు అనే విల్లుకొరకు చెక్కబడిన అంబులు. వాటి శక్తి విల్లుకు సమమైనదిగా వుండాలి. మినిస్ట్రీలు మానవుల తలంపుల మీద, ఆశల మీద నిర్మింపబడకూడదు. బోయవాడు విల్లు, అంబు రెండూ ఒకదానికొకటి తగిన విధంగా తయారు చేసుకొంటాడు. అతనికో గురి వుంది గనుక గురిని కొట్టడానికి విల్లంబులలో దేనికెంత శక్తి కావాలో అతనికి తెలుసు. అలానే దేవుని ప్రణాళికలు కూడా. అందుచేత గురి నీవు ఏర్పరచుకున్నదై వుండకూడదు. అంటే నీ మినిస్ట్రీ నీ ఆలోచనలనుండి, ఆశలనుండి పుట్టినదై యుండకూడదు. ఇది మినిస్ట్రీ ప్రారంభించేవారు నేర్చుకోవాల్సిన మొదటి పాఠం. దేవుడు ఎలా మాట్లాడతాడో గతంలో ఓ మారు విన్నవించుకొన్నాను. మరో మారు కూడా చెప్పడానికి నాకు విసుగనిపించదు.

1. పదే పదే ఒక వాక్యం ద్వారా గానీ,
2. నీవు చదివే బైబిల్ పాఠం ద్వారా గానీ,
3. నీవు వినే వాక్యం ద్వారా గానీ,
4. నీవు ఇన్వాల్వ్ అయ్యే సంభాషణల్లో గానీ,
5. అజ్ఞాత స్వరం ద్వారా గానీ,
6. స్వప్నం ద్వారా గానీ – నీ నిమిత్తం దేవుడు నిర్ణయించిన పని నీకు తెలియపర్చబడుతుంది.



అన్ని మినిస్ట్రీలూ ఇదే విధంగా వుంటాయని చెప్పలేం. కొందరు దేవుని సేవకు హృదయపూర్వకంగా సమర్పించుకొని వారికి తెలిసిన విధంగా నమ్మకమైన సేవ చేస్తారు. ఇదీ దేవుడంగీకరించిందే. ఇట్టి పరిచర్యల్లో నీ పరిస్థితులను దేవుడనుకూలింప చేస్తాడు. మరికొందరు కేవలము పరిస్థితులనుకూలించాయి గనుక సేవలోకి దిగుతారు. సమర్ధవంతంగా చేయగలుగుతారు కూడా. దీనికి లోక జ్ఞానం, మానవ జ్ఞానం కలిసివచ్చిన లాభాలు. ఇంకా పరిచర్యలను 'దేవుడిచ్చిన పరిచర్య' అనీ, మానవులిచ్చిన పరిచర్య' అనీ, 'నీకు నీవే ఏర్పరచుకొన్న పరిచర్య' అనీ కూడా చెప్పొచ్చు. – ఇంతవరకూ ఇది పరిచర్యల పర్వం.

అయితే నీ జీవితంలో ప్రతీ స్థితికీ ఒక గురి / లక్ష్యం కావాలి. అంటే నీ జీవితం ప్రణాళికా బద్ధమై యుండాలి. దీన్ని గోల్ సెట్టింగ్ అంటారు. గోల్ లేకుండా బ్రతుకు బండినీడ్వడం గమ్యంలేని ప్రయాణం లాంటిది. మరో మాటలో చెప్పాలంటే 'లాటరీ' లాంటిది. నీ కుటుంబ జీవితానికి గురి కావాలి. నీ ఉద్యోగ జీవితంలో గురి వుండాలి. అలానే నీ సమాజ జీవితంలో, ఆర్థిక జీవితంలో, మరి ముఖ్యంగా ఆధ్యాత్మిక జీవితంలోనూ గురి కలిగి వుండాలి. లేకపోయినట్లయితే బ్రతుకు గాలివాటమై పోతుంది.

పని యేదైనా పనిని బట్టి నీవు యేర్పరచుకొనే గోల్స్ దీర్ఘకాల గురి / లక్ష్యాలు గానూ, స్వల్పకాల గురి / లక్ష్యాలు గానూ ఏర్పచుకొంటావ్. గోల్ సెట్టింగ్ నేర్పే వారు దీన్ని స్మార్ట్ గోల్స్ అంటారు. 'SMART' అంటే – 'Specific' (ఖచ్చితమైన) 'Measurable' (కొలవ గలిగిన), Achievable (సాధించ గలిగిన), 'Relevant' (సందర్భానికనుకూలమైన), & Time bound' (కాల పరిమితి కలిగిన) అని వారి భాష్యం. ఇది సమంజసమైనదే. క్రైస్తవులంగా గోల్ సెట్టింగ్ మనకు వర్తింప జేసుకొంటే 1. ఫెమిలీ గోల్స్ (కుటుంబ), 2. జాబ్ గోల్స్ (ఉద్యోగ) 3. కమ్యూనిటీ లైఫ్ గోల్స్ (సామాజిక జీవిత), 4. ఫినాన్షియల్ గోల్స్ (ఆర్థిక), 5. ఇంటలెక్ట్యువల్ గోల్స్ (విజ్ఞాన సంబంధమైన), & 6. స్పిరిట్యువల్ గోల్స్ (ఆత్మీయ) కంపల్సరీ అని గుర్తించాలి. 'FJCFIS' అని గుర్తుంచుకొంటే మంచిది. వీటిలో నిజానికి చివరిది ముందుకు రావాలి. అంటే స్పిరిట్యువల్ గోల్స్‌తో గోల్ సెట్టింగ్ ప్రారంభం కావాలి. క్రైస్తవ జీవితంలో 'స్పిరిట్యువల్' అనే భాగం తప్పని సరైనప్పటికీ దురదృష్టం కొలదీ అనేకులకిది ఆప్షనల్ అయిపోయింది. ఇవి కాక మినిస్ట్రీ గోల్స్ కూడా వుంటాయి. గోల్ పోస్ట్ లేకుండా ఫుట్‌బాల్ ఆడితే బంతి బోర్డర్ లైన్ దాటినప్పుడెల్లా గోల్ ఐనట్లే! అందుకే జీవితానికి గోల్ సెట్టింగ్ అవసరం. ప్రతీ పనికీ ప్లానింగ్ అనేది అవసరం. గోల్ సెట్టింగ్ చేసుకొనేవారు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అన్ని ఏరియాస్ లోనూ వృద్ధిని సాధించాలనే ఆలోచనతో గోల్ సెట్టింగ్ చేసుకోవాలి.

**1. ఫేమిలీ గోల్స్ :** నీ కుటుంబ శ్రేయస్సు కొరకు ఈ సంవత్సరం ఏమి చేయాలనుకొంటున్నావ్? – నీ, నీ భార్య/ భర్త, బిడ్డల ఆరోగ్య విషయం – ఏమైనా మెడికల్ టెస్టులు చేయించాల్సిన అవసరం వుందా? నీవు కార్ డ్రైవింగ్ నేర్చుకోవాలనుకొంటున్నావా? ఏదైనా డిగ్రీ చేయాలనుకొంటున్నావా? ఈ సంవత్సరం నీ కుటుంబాన్ని ఎక్కడికైనా విహార యాత్రకు తీసుకు వెళ్ళాలనుకొంటున్నావా? వీటన్నిటికీ డేట్స్ ఫిక్స్ చేసుకోవాలి. డేట్స్ ఫిక్స్ చేసుకోకపోతే నీవెప్పటికీ నీ గోల్ నెరవేర్చలేవు. టైమ్ దొరికితే చేయొచ్చులే అనుకోవడం వల్ల నీ పనులు ఓవర్ లేప్ అవుతూ వుంటాయి. ఏ పనీ సవ్యంగా జరక్కపోవచ్చు.

**2. జాబ్ గోల్స్ :** నీ ఉద్యోగ నిర్వహణలో ఉన్నత లక్ష్యాలు సాధించడానికి ఏం చేస్తే బావుంటుంది? ఏమైనా కంప్యూటర్ ట్రైయినింగ్ అవసరమా? నీ సహచరులతో నీ సంబంధాలు మెరుగు పర్చుకోడానికి ఏం చేస్తే బావుంటుంది? ఈ సంవత్సరం పని చేసుకొంటూనే లాస్ట్ ఇయర్ పెండింగ్‌లో పెట్టిన ఫైల్స్ పూర్తి చేయడానికి ఏం చేస్తే బావుంటుంది? క్రైస్తవునిగా నీ సహాయాన్ని కోరి నీ వద్దకు వచ్చేవారికి గత సంవత్సరం కంటే ఇంకా ఎక్కువగా సహాయపడ్డానికి ఇంకా ఏంచేస్తే బావుంటుంది? వగైరా.

**3. కమ్యూనిటీ లైఫ్ గోల్స్ :** కాలం వేగంగా ప్రయాణం చేస్తోంది. ఈ ప్రయాణంలో నీవు వెనుకబడి పోకూడదు. కాల గమనాన్ని గుర్తిస్తూ నీ కుటుంబం ఏం నేర్చుకోవాలి? అందరి పిల్లలూ విద్యలో ఎడ్వాన్స్ అయిపోతున్నారు. ఇళ్ళు కట్టించుకొంటున్నారు, పిల్లలకు పెళ్ళిళ్లు చేస్తోన్నారు, సమాజంలో గౌరవప్రదమైన జీవితం నిర్మించుకొంటున్నారు. ఇంటి చుట్టూ మొక్కలు పెంచుకొని గృహాన్ని అందంగా వుంచుకొంటున్నారు. వారి కాలనీ శుభ్రత కొరకు ప్రయత్నాలు చేస్తోన్నారు. నీ వేం చేయాలనుకొంటున్నావ్?

**4. ఫినాన్షియల్ గోల్స్:** నీ ఆర్థిక పరిస్థితి మెరుగు పడడానికి ఏ స్టెప్స్ తీసుకోవాలనుకోంటున్నావ్? గత యేడాది చేసిన అప్పులు తీర్చి మనశ్శాంతితో బ్రతకాలనుకొంటున్నావా? భవిష్యత్తు కొరకు – అంటే నీ పిల్లల చదువు, పెళ్లిళ్లు వగైరా కొరకు ఏవైనా క్రొత్త సేవింగ్స్ పథకాలు ఫాలో అవ్వాలనుకొంటున్నావా? నెల రాబడిని బట్టి దైవ కార్యాలకూ (దశమ భాగాలూ, ఇతర కానుకలూ), కుటుంబ పోషణకూ, మెడికల్ నీడ్స్ కొరకూ, వస్త్రావసరతలకూ (క్రిస్మస్‌కి క్రొత్తబట్టలు కావాలంటే అప్పుచేయడం కాదు, దానికంటూ సేవింగ్స్ నేర్చుకోవాలి), స్కూల్ ఫీస్ కొరకూ, వినోదం కొరకూ, ట్రేవల్స్ కొరకూ, అమ్మా నాన్నల అవసరాల కొరకూ మొదలైన వాటి గూర్చి పొదుపు పథకాలూ, రైట్ ప్లానింగ్ నీకు కావాలి.

**5. ఇంటలెక్ట్యువల్ గోల్స్ :** జ్ఞాన సంపాదన కొరకు ఏ బుక్స్ చదివితే బావుంటుంది? ఏ లెక్చర్స్‌కు అటెండ్ ఐతే మేలు కలుగుతుంది? ఎవరితో సంభాషణ పెంచుకొంటే మంచిది? వాట్సప్ లో కాపీ స్టేట్మెంట్స్ పంపే బదులు నేనే స్వయంగా ఆలోచించి స్టేట్మెంట్స్ పంపే దశకు ఎదగాలంటే ఏంచేయాలి?

**6. స్పిరిట్యువల్ గోల్స్ :** దేవుణ్ణి సంతోషింప చేయడానికీ, ఆయనతో క్లోజ్ రిలేషన్షిప్ కలిగి వుండడానికీ ఏం చేయాలి? వెనుక బడిన నా స్పిరిట్యువల్ లైఫ్ పునర్నిర్మించుకోడానికి ఏం చేస్తే బావుంటుంది? వ్యక్తిగత, కుటుంబ ప్రార్ధనా సమయాన్ని ఎలా పెంచుకోవాలి? వాక్య జ్ఞానం – అంటే దేవుని ఆలోచనలూ, ఆశలూ గ్రహించడానికి ఏం చేస్తే బావుంటుంది? దేవుని కొరకూ, సువార్త పనికొరకూ, సువార్తికులను ప్రోత్సహించుట కొరకూ ఇంకా ఏం చేయాలి? మిత్రమా, వీటన్నిటిలోనూ సమయ పాలన, అంటే ప్రతీ పనికి ఎంత సమయాన్ని కేటాయించాలి? ఏ సమయమైతే బావుంటుంది? అనే ప్లానింగ్ ప్రాముఖ్యం.

ఈ నూతన సంవత్సరములో మనలో ఎక్కువమందిమి గోల్ సెట్టింగ్ నేర్చుకొంటే లైఫ్‌కు డిసిప్లిన్ వుంటుంది. పనులు సకాలంలో జరుగుతాయి. ఎవర్నీ నిందించాల్సిన పనివుండదు. మే గాడ్ హెల్ప్ అజ్.

– **ప్రియనాథ్ రూఫస్**

# అద్భుత ఆత్మీయ అనుభవాలు డబ్ల్యు.టి.సి. శిఖరాగ్ర సమావేశం



డా॥ ఆంద్రూ పాలపర్తి,
ప్రిన్సిపల్ రిటైర్డ్, ఏ.సి. కాలేజ్

ప్రపంచ పటములో ప్రత్యేక స్థానం సంతరించుకున్న లండన్ మహానగరంలో డబ్ల్యు.టి.సి.యస్. – లండన్ 2016, పేరుతో అక్టోబర్ 28–30 వరకు బేతేల్ మినిస్ట్రీస్ – (తెలుగు క్రైస్తవ సంఘం, లండన్) వారి సహకార సమన్వయముతో గ్లోబల్ తెలుగు క్రిస్టియన్ మినిస్ట్రీస్ నిర్వహించిన సమావేశం దేవునికి మహిమకరంగా, పాల్గొన్న పలుదేశాల ప్రతినిధులు ఒకరి సేవా అనుభవమును మరియొకరితో పంచుకొనే మంచి ఆశీర్వాదకరమైన అవకాశంగా నేను భావిస్తున్నాను.

ఈ సదస్సుకు ప్రధాన ప్రసంగాంశముగా నిర్ణయించిన "సర్వెంట్ హుడ్ – ఏ కాల్ & ఏ ఛాలెంజ్" దైవసేవకులు తాము చేస్తున్న పరిచర్యలోని బలహీనతలను, లోపాలను గుర్తించి వాటిని తొలగించుకొని సేవలో ముందుకు సాగిపోవడానికి ఒక సవాలు విసిరింది. ఈ సందర్భంగా ప్రచురింపబడిన ప్రత్యేక సంచికలో " పరిచర్య నాయకత్వము" మీద పెద్దలు వ్రాసిన వ్యాసాలు, ప్రసంగించడానికి ప్రత్యేకింపబడిన దైవసేవకులందించిన సందేశాలు ప్రతినిధులకు ఆదర్శ పరిచారక నాయకత్వం మీద చక్కటి అవగాహన కలిగించేవిగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో మూడు దినాలు మధురమైన, మనస్సును రంజింపజేసే ఆత్మీయ సంగీతాన్ని అందించిన సంగీత బృందము ఎంతైనా అభినందించదగింది.

ఈ సదస్సు ఆద్యంతము విజయవంతంగా సాగడానికి, ఆశీర్వాదకరముగా ముగియడానికి దేవుని మహాకృప మరియు దీనిని నిర్వహించడానికి ఆయన ఏర్పరచుకున్న జి.టి.సి. మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు, దైవసేవకులైన రెవ. డా॥లివింగ్ స్టన్ గద్దె, డా॥ దేవిడ్ చిగురుపాటి, డా॥ జోసఫ్ పాతూరి గార్లు ప్రార్ధనా పూర్వకంగా రూపొందించిన ప్రణాళిక, దానిని అతి సమర్ధవంతంగా అమలు చేసిన ఎక్సేక్యుటివ్ డైరెక్టర్ శ్రీ ప్రియనాథ్ రూఫస్, వీరికి అన్ని విధాల సహకరించిన రెవ. సలోమి సుఖేష్, బ్రదర్ సుఖేష్, బేతేల్ తెలుగు మినిస్ట్రీస్, (తెలుగు చర్చి – లండన్) మరియు వారి యొక్క బృందముగా నేను అభిప్రాయపడుతున్నాను. చక్కటి వసతి సౌకర్యం, రుచి, శుచికరమైన ఆంధ్రా భోజన సదుపాయము చేయుటతో పాటు లండన్ పట్టణములో తప్పక చూడవలసిన ప్రదేశాలు, స్థలాలు, కట్టడాలు సందర్శించడానికి ఈ సంఘం చేసిన ఏర్పాట్లు ప్రశంసనీయం. ఇదే సమయంలో ఈ సదస్సు సిద్ధపాటు ప్రక్రియ అంతటిలో ప్రతినిధులకు సహనంతో, చక్కటి సేవలందించిన విజయవాడ ఆఫీస్ మేనేజర్ శ్రీ బెంజిమెన్ శామ్యూల్ వారి సిబ్బంది అభినందనీయులు.

డబ్ల్యు.టి.సి.యస్. – లండన్ 2016 సదస్సు, గ్లోబల్ తెలుగు మినిస్ట్రీస్ చరిత్రలో గర్వించదగ్గ, గుర్తుండిపోయే ఒక గంభీరమైన ఆత్మీయ సంఘటనగా సంభవముగా నిలుస్తుంది అనునది నా నిశ్చిత అభిప్రాయం. ఆల్ ప్రెయిజ్ అండ్ గ్లోరీ టు గాడ్.

మీ సహప్రతినిధి – పరిచారకుడు

*డా॥ ఆంద్రూ పాలపర్తి,* ప్రిన్సిపల్ రిటైర్డ్, ఏ.సి. కాలేజ్, గుంటూరు.


శ్రీమతి మాధురి మరియన్,
ఒంగోలు

మనప్రభువును రక్షకుడైన యేసయ్య నామమున జి.టి.సి.యెం. ద్వారా డబ్ల్యూ.టి.సి.యస్.లు నడిపిస్తున్న నాయకులకు నా వందనములు తెలియజేయుచున్నాను.

కలిసికట్టుదము, కట్టుటకుపూనుకొందమురండి అనే అద్భుతమైన దర్శన వాక్యము దేశ విదేశాలలో తెలుగువారి హృదయపునాదులను కదిలించినది. 2015 వ సం॥ యెరూషలేములో జరిగిన సమిట్‌లో దేవుని స్తుతిగానములతో ఘనపరచుటకు తన కృపను చూపాడు. కొన్ని సం॥లుగా యెరూషలేము చూడాలని నా చిరకాల వాంఛ అది జి.టి.సి.యెం. ద్వారా తీరినందుకు ఎంతో సంతోషించుచున్నాను. డబ్ల్యూ.టి.సి.యస్. లండన్ 2016లో "Servant hood - A Call and A Challange to Serve" అను అంశముతో మాట్లాడిన దైవజనుల ప్రసంగములు హృదయములను కదిలించినాయి. మధురమైన గానములతో దేవుని స్తుతించిన బి.యం.టి.సి. క్వయిర్ సంగీతముతో హృదయములు పరవశించాయి. జి.టి.సి.యెం. ద్వారా జరిగిన డబ్ల్యూ.టి.సి.యస్ ప్రపంచ దేశాలకు సువార్తను అందించిన దేశములో జరగటం మరచిపోలేని దివ్యమైన అనుభూతి. జి.టి.సి.యెం. ద్వారా జరిగించుచున్న అనేక కార్యక్రమములు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చూచి విని Inspiration కు లోనయ్యాను. City Tour మరిచిపోలేనిది. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన అనేక చారిత్రక కట్టడాలు, ప్రదేశాలు జీవితంలో చెరగని ముద్ర వేశాయి. ఇంతటి మహోత్తర కార్యసాధనకు నాంది పలికి దిగ్విజయముగా నిర్వహించిన జి.టి.సి.యెం.కి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేయుచు, దేవుడు జి.టి.సి.యెం.ను నూరంతల ఆత్మఫలములతో నిండుగా దీవించునుగాక. ఆమెన్.

# MY IMPRESSIONS OF WTCS - LONDON 2016


*Dr. Regi Paul,*
*Chicago, USA*

It was a great blessing to attend the Global Telugu Christian Conference in London this past October. The Global Telugu Conference was held at Bethel Ministries Telugu Church in London, United Kingdom and was attended by Telugu Christian delegates from all over the world. The three day conference was filled with excitement and passion, rooted in the cause of Christ with a mission and vision how to serve our Lord from the place where you are.

I found the summit to be one of the most innovative and it challenged us to follow in the Great Commission of Christ. The conference speakers enlightened us on how to be humble in serving others and how to face modern challenges in future evangelism. In Matthew 28:19-20, we are clearly challenged to "Go ye therefore, and teach all the nations, baptizing them in the name of the Father, and of the Son, and of the Holy Ghost." The conference renewed our spirit in Christ and recommitted our individual responsibility in spreading the Gospel of Christ. The conference was a time of individual commitment and joyous fellowship in the company of other believers, all of whom were learning together and finding new and effective pathways in serving others.

The most important part of the conference was the discussion of the challenges we face in ministering within our homes, workplaces, communities and churches. We were reminded to pray and reflect Christ's actions in our daily life. Our ministries require us to model a Christ-like behavior and character in our homes, families, churches, communities and our workplaces.

Many of us felt renewed and equipped to serve our respective groups. It was three days of worship that left me humbled, challenged and in awe of Christ teachings toward others. Future Church is experiencing a massive cultural change. Summits like these are the perfect opportunity for us to develop a strategy on how to handle these challenges. The most important lesson, I learnt through this Global Conference is to serve the great commission of Christ from where you are and just as you are and not so much just with prayer alone but through your Christian behavior, Character and Action reflecting Christ like activities.

I look forward to being a part of the next conference.

వచ్చే నెలలో మరోమారు కలసికొనే వరకు ఒకరినిమిత్తం ఒకరం ప్రార్థించుకొందాం.
దేవుని కృప మీకు తోడైయుండి ఆశీర్వదించును గాక.
క్రీస్తులో మీ సహదాసుడు **ప్రియనాథ్ రూఫస్,** ఎక్సేక్యూటివ్ డైరెక్టర్

ఫోన్ : 09494908413, 09848978222 ఈ మెయిల్ : rufus1410@gmail.com
**జి.టి.సి.ఎం. అడ్రస్ :** 11-115, చాపరాల వారి వీధి, అశోక్ నగర్, విజయవాడ-520007. ఫోన్: 0866-2555687.
మేనేజర్: 098660 83001, ఆఫీస్ అసిస్టెంట్: 099087 87745.